# అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**పటమట(విజయవాడతూర్పు):** అంగన్‌వాడీ కేంద్రాల్లో కార్యకర్తలు, ఆయా పోస్టుల భర్తీ చేసేందుకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు సీడీపీవో జి.మంగమ్మ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. విజయవాడ 21వ డివిజన్ కరకట్ట -6 అంగన్‌వాడీ కార్యకర్త పోస్టు బీసీ-ఎ, 2వ డివిజన్ మాచవరంలో ఒక ఎస్సీ, 2వ డివిజన్ కార్మిక నగర్- ఓసీ, 7వ డివిజన్ ఉడ్ పేట ఎస్సీ, 9వ డివిజన్ కాకాని నగర్ బీసీ-బి, 14 డివిజన్ అంబేద్కర్ నగర్‌కు ఓసీ, 16 డివిజన్ మధుసూదన నగర్ బీసీ-డి, 17 డివిజన్ ద్వారకానగర్-1 ఎస్టీ, 17వ డివిజన్ కరకట్ట-5 ఓసీ, 18 డివిజన్ తారకరామానగర్‌కు బీసీ-ఎ, 22వ డివిజన్ భ్రమరాంబపురం బీసీ-ఈ, 22 డివిజన్ భ్రమరాంబపురం-3కు ఓసీ కేటగిరిలో అంగన్‌వాడీ సహాయకుల పోస్టులను భర్తీ చేసేందుకు ప్రభుత్వం అనుమతి మంజూరు చేసిందని పేర్కొన్నారు. ఈ పోస్టులకు జూలై 1వ తేదీ 2023 నాటికి 21 – 35 ఏళ్ల లోపు వయస్సు కలిగి 10వ తరగతి ఉత్తీర్ణత పొంది, స్థానికంగా నివాసం కలిగి వివాహితురాలై ఉండాలన్నారు. నివాస, కుల ధ్రువీకరణ పత్రాలు, ఆధార్, రేషన్ కార్డులను దరఖాస్తు ఫారంతో జత చేసి ఈ నెల 14వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు కానూరులోలోని సీడీపీవో, విజయవాడ రూరల్ కార్యాలయంలో వ్యక్తిగతంగా అందజేయాలన్నారు.